The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదారాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn.) THURSDAY 14-12-33

ఒక వారము తరువాత ప్రాతప్రతిక కోరినచొ వెలకు పరిమితి లేదు.

సంపుటము ౭ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం॥ మార్గశిరబ॥౧౨ గురువారము ౧౧-౩-౧౩౪౩ ఫ { సంచిక ౬౧



రసాయనశాస్త్ర ప్రకారముగా మంచి పరిమళము కలిగిన పుష్పముల గనములతో తయారుచేసిన

మలబార్ సబ్బులు

ఎంత మాత్రము న్ను మృగముల క్రొవ్వు చేర్చక చేయబడినవి.

The VEGETABLE SOAP WORKS, CALICUT

Proprietors —Sait N. P. & Co, of Sunbrand Umbrella fame
Branch Depot — 247—A, China Bazaar Road
G. T. MADRAS.

శ్రీ కృష్ణాభవను హోటల్

ఆబిద్ బిల్డింగు హైద్రాబాదు

రుచ్యమగు ఫలాహారములు, మంచిభోజనము. ప్రయాణీకులకు విశ్రాంతి సౌకర్యములు అన్నియు చౌక వెలలలో లభించగలవు స్టేషనరీ సామానులుకూడ ఇచట అమ్మబడును.

కే. యన్. కృష్ణయ్య ప్రొప్రయిటర్

Krishna Bhavan Hotel

శ్రీలక్ష్మి పండ్లపొడి

పండ్లను శుభ్రము చేయుటయేగాక పండ్లనొప్పులు, చిగుళ్లవాపులు, నోటియందుండు దుర్వాసన వగైరా అన్ని నోటివ్యాధులు పోగొట్టును ఒకసారి వాడిచూడుడు వ్యాపారస్థులకు వేరవెలలకు యివ్వబడును. ఇందులో ఉప్పరకము, తీపిరకము అని రెండురకములున్నవి పొట్లం ౧౦-౧-౦ పొసుడు ౧-౧౨-౦

పి. యల్ నారాయణఅండుకో సోల్ ఏజంటు

శ్రీ లక్ష్మి టూతుపౌడరు అండు కమిషన్ ఏజంట్సు

ముర్లీధర్ బాగ్, త్రూప్‌బజారు, హైదరాబాదు దక్కన్.

6610 ఇమాంబాడీ, సికింద్రాబాద్

వచ్చినవి. వచ్చినవి.

రామదాసు నాటకము సెట్టు

His Master's Voice

తెలుగు భాషలో ౭ రికార్డులలో పూర్తి డ్రామా

వెల రూ ౧౭-౮-౦ వి. పి. ద్వారా పంపబడును.

అడ్రసు:— బి. జి. చిమల్గికర్

గౌలిగూడ హైదరాబాదు (దక్కను)

ఛగన్‌లాల్ నారాయణ్ జీ అత్తరు వ్యాపారము

పత్థర్‌గట్టా హైద్రాబాదు

మావద్ద అన్నివిధములైన స్వదేశీ అత్తరులు తైలములు అగరుబత్తిలు కుంకుమపువ్వు చాయసబ్బులు జర్దా మొదలగునవి అమ్మబడును.

సంస్థాన ప్రభువులు : అంటరానితనము

—గాంధిమహాత్ముడు

గాంధిమహాత్ముడు తన సంచారములో రాయపురమునకు పోయినపుడు వారికి అచట 'రాజకుమార కళాశాల' లో చదువు విద్యార్థులయెదుట ఉపన్యసించుటకు అవకాశము లభించెను. అప్పుడు వారిచ్చిన ఉపన్యాసముయొక్క సారము ఈక్రింద ఉల్లేఖింపబడుచున్నది.—

మీరు నన్ను ఆహ్వానించినపుడు నాకు ఇచట ఆహ్వానసంఘమువారు తగిన అవకాశము నిచ్చుచో ఇచటి విద్యార్థులయెదుట ఉపన్యసించిన బాగుండునని నాకనిపించెను. ఈ విద్యార్థుల విద్య పూర్తి కాగానే వారు గొప్ప బాధ్యతను భారమును వహింపవలసియుండును. ఆహ్వానసంఘమువారు ఈ ఉపన్యాసమునకుగాను ఒక గంటను ప్రత్యేకింపగల్గియుండుట నాకు అధిక సంతోషమైన విషయము. ఆర్యా, నన్ను ఈవిధముగ ఆహ్వానించి, అందుమూలమున యిప్పుడు మీ కరుణాపూరితములగు రక్షణలోనున్న యువకులకు నా సందేశమును తెల్పుటకవకాశ మిచ్చినందుకు మీకు వందనములు. 'మీరు మీకిష్టమగుచో హిందూస్థాని భాషలలోనే ఉపన్యసింపవచ్చును. కాని ఇంగ్లీషులో ఉపన్యసించిన నాకు బాగుండును' అని మీరు నన్నాహ్వానించిన శుకలాల్ జీగారితో చెప్పిపంపినపుడు మీరు చక్కగా ఆలోచించియే అట్లు చేసినారు. అంతట నేను మీకు జాబు వ్రాయగా మీ రక్షణలోనుండు బాలురలో చాలమందికి హిందూస్థాని రాదని జవాబిచ్చితిరి. కాబట్టి నేను వెంటనే, సాధారణముగా నేను అవలంబించు ఆచారమునకు విరుద్ధముగానైనను, ఇంగ్లీషులో ఉపన్యసించుటకు నిశ్చయించుకొంటిని. మీ కళాశాలాధ్యక్షులవారు తమకు తెలియకుండానే, నా సందేశమునకు మూలమునుకూడ ఇచ్చినారు. ఇచటి రాష్ట్రముల ప్రభువుల మిత్రులగు మీరు విజ్ఞానము క్రమముగా వ్యాప్తిజెందుచుండ, రాకపోకలు త్వరగా జరుగుచుండ నీరోజులలో ఇతర రాష్ట్రములతో పోల్చిచూచినపుడు చాలా చిన్నవైన మీ రాష్ట్రముల విషయములతో మీరు తృప్తిపడియుండక ఇతర రాష్ట్రీముల విషయముకూడ మీ దృష్టిలో నుంచుకొనగలరని అందరును ఆశించుదురు. మీరు అట్లు చేసినయెడల— కాలబలముచే మీరు విధిలేక అట్లు చేయవలసి వచ్చునని నా నమ్మకము— మీ స్వీయరాష్ట్ర భాషనేగాక ఈ దేశమంతటను విశేషముగా వాడబడుచున్న భాషనుగూడ మీరు నేర్చుకొనవలసియుండును. ఈ దేశములో ౨౨ కోట్లమందికంటె పైగా వారితో చెప్పినదానిని అర్థము చేసికొనుటకు కావలసినంత మట్టుకు హిందీ లేక హిందూస్థాని కొద్దిగానైనను తెలిసినవారు గలరని మీకు తెలియక యుండవచ్చును —మీకెవరికిగాని తెలియదని నా నమ్మకము. మోయవలసినంటి భారమును మోయవలసియుండు ఏ భారతీయుడుగాని అంత అధికము గావాడుకలోనుండు భాషను తెలిసికొనకుండుటకు యిష్టపడడు. హిందీయెడ నాకు గల పిచ్చిపక్షపాతములోకూడ ఒక నియమము గలదు. ఇంగ్లీషు భాష నేను ప్రేమించుచునదే. విదేశీయునికి ఆంగ్లేయులతో పోటీజేసి మాట్లాడుటకు సాధ్యమైనంత వరకు ఇంగ్లీషుభాషలో మాట్లాడుట నాకును ఇష్టమైనది. అట్టి మెట్టుకు నేను చాలాదూరముగా నున్నానని నేనెరుగుదును. నాకు తెలిసినంత యింగ్లీషుకూడ నేను అనేక సంవత్సరములు ఇంగ్లీషువారి మధ్యను ఇంగ్లీషు మాట్లాడువారిమధ్యను నివసించుటవలన అభ్యాసమైనది నాకు నూర్లకొలది ఆంగ్లేయపురుషులు ప్రాణమిత్రులు. కాబట్టి హిందూస్థాని నేర్చుకొనుట మీవిధియని నేను చెప్పునపుడు నేనేదో నిమిత్తముతో ఇట్లు చెప్పుచున్నానని లేనిపోని ఊహలు చేయవలదు. ఈ దేశముయొక్క విశేషస్థితిని గమనించి భారతీయ సంస్థానాధిపతులు హిందూస్థానిభాషను తెలిసికొనుట అవసరమనియు, ఆభాష మూలమున మాత్రమే ఇండియాలో జనసామాన్యముయొక్క నిజమైన స్థితిగతులను తెలిసికొనుట సాధ్యమగుననియు నాతోపాటు నమ్మవలసినదని కళాశాలాధ్యక్షులవారిని కళాశాలలోని ఇతర ఉద్యోగులను నేను ప్రార్థించెదను.

ఈవిషయము నన్ను నేనుచెప్పదలచిన ప్రధానాంశమునకు దెచ్చినది. అనేక జీవిత విషయములలో మనము ఇంగ్లీషువారిమధ్య నున్నాము. అనేకపర్యాయములు నేను పాలకు లవలంబించు మార్గమును దూషింపవలసివచ్చెను. నేను చెప్పవలసినమాటను మ్రింగనైన మ్రింగలేదు. నేను నా హృదయము ప్రేరేపించినట్లు ఏమిగాని దాచక చెప్పివేసియుంటిని అయినను నేను ఇప్పుడే మీకు చెప్పియున్నట్లు నాకు ఇంగ్లీషువారిలో నూర్లకొలది అతిసమీప మిత్రులుగలరు. వారికొన్ని అమూల్యములగు మంచిగుణములు గలవు. వాటిని నేను మెచ్చిపోజాలను వాటిలో మీకొకదానిని ఎత్తిచెప్పెదను. ఇంగ్లండులో ఆదేశపు గొప్పవంశపువారికిని వారి యిండ్లలో పనిచేయు సేవకులకును సంబంధము ఒక్క కుటుంబములో నుండువారికి ఉన్నట్లుండును. వారియిండ్లకు నేను పోయినప్పుడు వారికిని వారి నౌకర్లకును సూక్ష్మమైన ప్రేమబంధము కలదని కనుగొని నేను సంతోషభరితుడనైతిని. అక్కడ అంటరానితనమే లేదు. నేను మీకు చెప్పినది, అక్షరాక్షరముకూడ, ఇంగ్లండులో నూర్లకొలది గొప్పవంశములవారి విషయమున యథార్థము. నేనువెళ్లినచోట నంతయు నేను చూడవలసినది చూచినపిమ్మట నాకు ఇంటిపనులు చేయువారితో పరిచయము కలిగింపబడెను. వారునాకు పరిచయము చేయబడునప్పుడు తక్కువవారుగాగాక కుటుంబములో చేరినవారివలెనే పరిచయము చేయబడిరి. ఇట్టి ఆనందము లభించునని నేను మొదట అనికొనియుండలేదు. మీజీవితములో మీరుగూడ మంచిగుణమును అవలంబించెదరుగాక యని నాకోరిక. మన దురదృష్టవశమున మనవలె సంస్థానప్రభువులు ప్రభువులే యనియు వారెన్నటికినిగాని సామాన్యులతో ఏకమత్యము గల్గియుండజాలరనియు ఒక అభిప్రాయమున్నది. కాబట్టి—ఇప్పుడెంత అవసరమైన దనగా— మీరు ప్రత్యేకముగా [illegible]లను కట్టింపవలసినంత అవసరము పట్టినది. [illegible] వదగిన విషయము అంతయు [illegible] కళాశాలలకును పోవుటకు [illegible] ధైర్యమున్నను యిష్టములేదు. సార్వభౌమచక్రవర్తియు యిప్పటి చక్రవర్తియు— నేను చెప్పుదానిలో మార్పుకొనదగినది ఉండవచ్చును— నౌకాదళమునందు సామాన్య నావికులవలె పనిచేసియుండిరనియు; ఆతండ్రికొమరులు తిరుగుబడిన నావికుని జీవితములో కష్టముల నన్నిటి ననుభవించియుండిరనియు మీకు తెలియకపోవచ్చును. మీరు చేసెదరా? మీరు ఉష్ణగృహములలో పెంచబడినట్లుండుదురు. భగవంతుడు ఎవరికిలేని దివ్యత్వమును మీకు విశేషముగానిచ్చినాడని మీరు నమ్మునట్లు మీకు బోధచేయుచున్నాను. సామాన్యులకు లేని అవకాశములు మీకు ఉన్నవనియేతప్ప మీకును సామాన్యులకును మఱే విభేదముగూడ లేదు. నామాటనమ్ముడు. మీరు మీకు భగవంతుడిచ్చిన అవకాశములను ఉపయోగింపనిచో భగవంతుని లెక్కపుస్తకములో మీపై అదియొక తప్పుగా లెక్కింపబడగలదు. విద్యయనగా మీలో ఏదైతే శ్రేష్ఠతమమైనదిగలదో దానిని వికసింపచేయుటయని తెలిసికొనుడు. మనఅందరితోకూడ మంచికిని చెడుకునకూడ శక్తి లీనమై యున్నదని మీరును నేనుకూడ తృప్తిపడవచ్చును. కాబట్టి ఈ దేశమందు అతిదరిద్రునితో సానుభూతి గల్గియుండుటకు మీరు నేర్చుకొననిచో మీవిద్య యంతయు వ్యర్థమని నా తలంపు. ఇట్లు అస్పృశ్యతా విషయమునకు వచ్చినాను. ప్రపంచములో ఏఇతర భాగములలోగూడ అస్పృశ్యతవంటి ప్రసిద్ధమైన దురాచారమునకు ఇండియాలో హిందువులలోవలె ధర్మశాస్త్రములు సమ్మతించుచున్నట్లు వాదింపలేదు. ఇంతవరకు మీరు నేను చెప్పినదానిని ఒప్పుకొన్నచో హరిజనుడు జనులందరిలో నొక మనుష్యుడని మీరు తలపవలసి యుండును. మీకును అతనికిని భేదములేదని కూడ మీరు తెలచవలసియుండును. అస్పృశ్యత పాడు దురాచారమును మతము మీతల్లిదండ్రులు ఒప్పుకొనక పోవచ్చును మీరు వ్రాయు, చిన్నప్పుడు ప్రహ్లాదునివలె, నమ్మకమువలన కలుగు ధైర్యమును చూపవలెను. గొప్పతనముగా తక్కువతనముగాని వంశపరంపరగా వచ్చుననుసిద్ధాంతము ప్రాణులన్నియు ఒకటేయని స్పష్టముగా బోధించు హిందూమత మూలమునకు విరుద్ధమని నా అభిప్రాయము. మానవుని మతముల న్నటికి విపరీతము జరుగుచున్నది. హిందువులు అస్పృశ్యతను గట్టిగా పట్టుకొని వదలనిచో హిందూమతమున్ను హిందువులున్ను పదభ్రష్టులగుదురు. హిందూమతమువల్ల నాకు కావలసిన మనశ్శాంతి లభించుటచేతను ఈకాలమున మన మెట్టి గియున్నట్టువంటి అస్పృశ్యతకు అందులో ప్రమాణము కనపడకుండుటచేతను నేను హిందూమతము నవలంబించుచున్నాను.

నేను మిమ్ములను ఇంగ్లీషువారి మంచిగుణములను అనుకరింపవలసినదని కోరియున్నందున వారిచే గుణముల విషయమున జాగ్రత్తయని మీకు హెచ్చరిక చేయవలసియున్నది. నాకు ఆంగ్లే

యు [illegible] గౌరవముకలదు. [illegible]ము
మహాత్మ [illegible] శక్తియును బోధించువద్యము
గా [illegible] అరిష్టు బయలు ను
షము [illegible] అనగా చెడుమం
డి మరియు తెలుసుకొని మందిని గ్రహించి చెడును
త్యజించవలెను. అని చెప్పినారు. కాబట్టి మీరాదు
వారిజాతియందు రెండు చెడుతలవాళ్లను, త్రాగు
డు జూదములను వదలివేయవలసినదిగా కోరుచు
న్నాను. ఆంగ్లేయు లనేకులు వాటికి దుఃఖించు
దురు, మద్యముయొక్కయు వ్యసనముచే ఎన్నో
ఇంగ్లీషు కుటుంబములు చెడినవి నేను చూచినా
ను. అట్లే అనేక సంస్థానాధిపతులున్ను వాటిచే
చెడినారు. ఈ రెండు దురభ్యాసములకు త్యజించు
టకు మీరారు నేర్చుకొందురని నేను ఆశించుచు
న్నాను."

ఉపన్యాసాంతమున కళాశాలాధ్యక్షుడు "గాంధిగారు ఉపన్యాసంలో వారియొక భాగమును గూర్చి చెప్పెదరనుకొం టిని కాని వారు ఏవియుగాని ఒప్పుకొనక తప్పుని యథార్థముల ను చెప్పినారు" అనెను.

స్త్రీలకుగాను నూతనముగా కనుగొనబడిన

ఋతుశూలాంతకము

ముట్టుకుట్టుశూలలకు వజ్రాయుధము

మూడే దినములు వాడుడుండు

బహిష్టు అయినపుడు మైలరక్తమును జారీచేయును గర్భస్రావమైనవారలకు ప్రసవమైన వెంటనే బాలింతలకు గర్భాశయమునందలి చెడురక్తమును చీమును బయలుపరచును. వాతముచే పొత్తికడుపున బిళ్ళవలె నొప్పితో తిరుగుటను, పచ్చిపుండువలె నుండుటను, తప్పక పోగొట్టును ప్రతిఖురాకునందు గుణమునకు గ్యారంటీనిచ్చును.

అనేకమంది డాక్టరులచే కొనియాడబడినది.

౧౬మాత్రలుగల బుడ్డి ౧కి వి. పి. రు ౧-౫-౦

౩౨మాత్రలుగల బుడ్డి ౧కి వి. పి. రు ౨-౮-౦

పోష్టేజి ప్రత్యేకము.

పండిత పి. ఆర్. శాస్త్రి

A. M. A ఇ

చరకనికేతనం

6619 No. ఇమాంబావిడీ

ఆంధ్ర గ్రంథమండలి

మారీసుపేట, తెనాలి.

స్థాపితము 1928

రాబోవుచున్నది. పీఠికాలఘువివరణసహిత శ్రీమదాంధ్ర మహాభారతము శాంతిపర్వము క్రౌనుసైజు పూర్తి క్యాలికో మూడు భాగములు.

	భాగ ౧ కి		౩ భాగములకు
చందాదారులకు	0-11-0	...	2-0-0
యితరులకు	1-0-0	...	2-8-0
లైబ్రరీలకు	2-4-0	...	2-4-0

పోష్టుఖర్చులు ప్రత్యేకము.

వివరములకు:—

కె. ఎ. డి. ప్రసాదరావు. బి. ఎ.

ప్రకాశకులు

పల్లెటూరి ప్రజలనివేదనము

హత్యలు

మెదకుజిల్లాలో మాన్దూరు పోలీసుస్టేషనుకు చేరిన చించోలి గ్రామములో దోస్తప్ప అను వొకడు—ఎవరో తెలియుటలేదు—హత్య గావింపబడెను అతని శవము ఒక కాలువలో పడవేయబడెను

ఆదేజిల్లాలో కొయర్ పోలీసుస్టేషనుకు చేరిన ఫాతె షాబాద అను గ్రామములో ధంగుబాయి అను వితంతువు గర్భిణియై శిశువును కనెను. తనదోషము బహిరంగమగునని భయపడి ఆమె శిశువును ఒక వాగికెముడు కంపలో పారవేసెను.

నాందేడు జిల్లాలో ముద్గల్ పోలీసుస్టేషనుకు చెందిన బిన్హాగాం అను ఒకపల్లెలో మాంతాబాయి అను ఆమె తన కూతురుతో కూడ ఒక బావిలో పడిచచ్చెను.

బులెటిను

ప్లేగు ఉద్రేకము

మెదకుకు రాష్ట్రెల్వేదూరమున నున్న నాగాసపల్లి అను గ్రామములో కలరాప్రారంభమైనట్లు తెలియుచున్నది.

మూడవమెదకు త్రూపు

"ప్రాన్సు ట్రోఫీ"ని గెలిచి సంపాదించిన మూడవమెదకుట్రూపు గౌరవార్థమై ట్రూపువారు మెదకు అడవియందు ప్రవహించు ఒకవాగు సానుకొనియుండు ఒకచింతతోపులో సంతృప్తికరముగా విందనుభవించిరి భోజనపదార్థములు తయారగుచున్నంతలో సంగీతమును అనుభవించిరి భోజనానంతరము విశ్రాంతియు తర్వాత సాయంకాలము లఘుపలాహారములు అనుభవింప బడెను తుదకు "ట్రోఫీ" జయించిన వారు ఎప్పటికిని యిట్టిట్రూపుయొక్క గౌరవమును నిల్పుచుందిగలరను విద్యార్థిప్రోత్సాహ వచనములతో సర్వము ముగిసినగా అందరు ఇండ్లకుబోయిరి.

స్కాలర్ షిప్పులు

పర్బణి విద్యాభి సంఘము ఆపట్టణమునందలి విద్యార్థులకు మూడుస్కాలర్షిప్పులను దయచేసినది అంగ్లారెండు హైదరాబాదులో ఉస్మానియా యూనివర్సిటీ కాలేజిలోగాని ఔరంగాబాదు కాలేజిలోగాని చదువువారికి మూడవది పర్బని ఉన్నత పాఠశాలలో చదువువారికి.

బులెటిన్

తహసీల్దారు ఆఫీసుడబ్బు

అపహరించుట

పర్భనితహసీల్దారు ఆఫీసులో ఒకగుమాస్తా రూ ౧౨౦౦ లు అపహరించుటవాడట డబ్బునుఅతనివద్దనుండి రాబట్టినారు విచారణపూర్తి యగు వరకువరకు అతనిని ఉద్యోగమునుండి తీసివేసినారు.

—బులెటిను

సిరిపూరు తాలూకా అడవి వైస్రాయిగారిపరీక్ష

హిజ్ యెక్సలెన్సి వైస్రాయి బహద్దురుగారు ఆసిఫాబాదు జిల్లాలో చేరిన సిరిపూరుతాలూకా అడవియొక్క తనిఖీ చేసినారు.

వరంగల్లు

వరంగలు పాఠశాలలలో క్రొద్ది కాలములోనే టోర్నమెంటు జరుగబోవుచున్నది. ఇందులో కొన్ని నాటకములు కూడా జరుగగలవు వారి డ్రెస్సులు తయ్యారుకాబడుచున్నవి

ఔరంగాబాదు కళాశాలపరీక్ష

ఉస్మానియా ఇంటర్మెడియట్ కాలేజి, ఔరంగాబాదుయొక్క షణ్మాసపరీక్ష, ౧౧ బహమన్ సన్ ౧౩౩౮ఫ, నుండి ప్రారంభమగు కొగలదు పాల్గొనదలచువారు రెండు రూపాయలతో సహా ౧౦ బహమన్ సన్ ౧౩౩౮ ఫ వరకు దరఖాస్తు పంపించవలసి యుండును.

ఇస్లామియాస్కూలు స్థాపన

నవాబ్ జుల్ఖదర్ జంగ్ బహదూర్ గారి తల్లిజబ్బుగా నుండుటవలన నవాబ్ బహదూర్ గారు డిసంబరు ౯ వ తేది వరంగల్లు ఇస్లామియా హైస్కూలు శంకుస్థాపన మహోత్సవమును జరుపజాలక పోయిరి నిలిచిపోయిన ఉత్సవము మరియొకప్పుడు జరుగగలదు.

జాల్నా సర్కారీపాఠశాల

జాల్నా సర్కారీపాఠశాల బహుమతి ప్రదానోత్సవము డిసెంబరు ౧ శుక్రవారము నాడు జరిగినట్లు తెలిసినది. మొదట పోటీలుజరిగెను ఆలీయుద్దీన్ అహమద్, తాలూకాదారు గారు సభాధ్యక్షత వహించిరి ధ్యాజాయకాపురు ప్రద్దీన్, యం ఏ హెడ్మాస్టరుగారు సాంవత్సరిక నివేదికను చదివిరి అంతటఅధ్యక్షులవారు బహుమతులను పంచిపెట్టిరి. చీకటిపడినపిమ్మట నాటకమొకటి వేయబడెను అందులో అందరికంటె చక్కగా ఆడినవారికి అబ్దుల్ బసీత్, మేజిస్ట్రేటుగారు బహుమతుల నిచ్చిరి

రైతుల అదృష్టము

హిమయత్సాగరు నెం. ౫౦౮ వడ్లు

మ ఘ వ విజ్ఞాపనశాఖవ వార్తాలయమునుండి ఈ క్రింది విషయము తెలుపబడుచున్నది —

హైదరాబాదు సంస్థాన వ్యవసాయశాఖవారు హిమయత్సాగరు నెం ౫౦౮ అను క్రొత్తరకపు వరిని సృష్టిచేసినారు అది తెలింగానా ప్రాంతమందు అనేకములగు పత్తిరలో రైతుల భూములలోననే పైరువేసి పరీక్షింప బడినది. అది యిప్పుడుచాలా ప్రసిద్ధికెక్కియున్నది అదియెక్కువ పంటను మంచిగడ్డిని నాణ్యమైన వడ్లను ఫలించునని వ్యవసాయకులు దానిని అభిమానించు చున్నారు అదిత్వరగా వ్యాపించియిప్పుడు వాడబడుచున్న సాధారణమైన వరివిత్తనము వాడకమాడి తప్పించగలదని ఆశింపబడుచున్నది వ్యవసాయశాఖవారు ఇప్పుడైనను విత్తనములు కావలెనని అడిగేవారికందరికి సప్లై చేయలేకున్నారు

అపూర్వవిజయము..   స్త్రీలకుమాత్రమే.

కుట్టుపనితరగతి

త్వరలో పేరును రిజిష్టరుచేయించుకొనుడు.   ఉపాధ్యాయినులుకూడ స్త్రీలే.

ముద్యపట్టణములో పోయిన విజయదశమితో నావ హిందూ స్త్రీలకొరకు కుట్టుపని తరగతి ప్రారంభింపబడినది. నాగరిక పద్ధతులలో స్త్రీపురుషుల అన్నిరకముల దుస్తులకత్తిరించి కుట్టుట నేర్పబడును. రుసుము చాలా తక్కువ. వివరములను స్వయముగా గాని లేక ఉత్తరప్రత్యుత్తరముల ద్వారా గానీ క్రిందివారివలన తెలుసుకొనుడు.

సూచన— స్త్రీ పురుషుల దుస్తులు చౌకగా కుట్టించి సకాలమునకు అందచేయగలము. ఒకసారి కుట్టించి చూడుడు

కేరాఫ్. హమ్మతుగంజ్   అఫ్జల్ పూర్ కర్, బంగళా

సుల్తానుబజారు   హైదరాబాదు దక్కన్

సౌభాగ్యవతి శాంతాబాయి రానడే.

జాబులు

జాగీరు ప్రజలదురవస్థ

మాల్గుజారీరకంతో తగ్గింపు

(సంతపురి—రామచంద్రరావు)

మహాఘనతవహించిన, నిజాం ప్రభుత్వమువారు తమసహజౌదార్యమువలన రైతులకనేక విధముల సౌకర్యాల నొసంగుచున్నారు వీనిలో నొకటి యీసంవత్సరం భూమిపన్ను తగ్గించబడి యున్నది అన్ని ధాన్యముల కపరిమితముగ ధరతగ్గినది పైరులు సరిగా ఫలించి యుండలేదు ప్రపంచమంతటిని ఆర్థికలోపే మావరించియున్నది. ఈకారణములవలన ప్రభుత్వమువారు రైతులకష్టమును గమనించి గతరెండు సంవత్సరములనుంచి భూమిపన్నును తగ్గించియుండిరి అదేప్రకారం యీసంవత్సరం కూడ పెట్టు (ఖుష్కీ) భూములకు నాల్గవవంతు, పల్లపు (తరి) భూములకు, ఆరవవంతు సర్కారురకమును తగ్గించియున్నారు ఇదేకాక అవ్వల్ కిస్తువరకు రైతులయింటికి పంటలు ఫలించి రాకపోవుటచేతను వచ్చినను అవి తినుధాన్యమైయుండును, వీనిని విక్రయించుటవలని రైతుకుటుంబము అల్లాడిపలసివచ్చునని తలంచి అవ్వల్ కిస్తును అప్రుడలచేసి, దువ్వంకిస్తుతో చాటువసూలు చేయుటకు ఆజ్ఞ యొసంగియున్నారు కావున ప్రభుత్వమునకు ప్రజలెంతయో కృతజ్ఞులు ఖాల్సాపరిస్థితులిట్లుండగా జాగీరురైతుల స్థితులెట్లున్నవో? మనము విచారింపవలసియున్నది.

అసలే జాగీరుయిలాకాలో భూమిపన్ను ఖాల్సాకంటె మిక్కిలి యెక్కువవున్నది పైగా యీగ్రామ బకాయి యొట్లులకు మేరలేదు జాగీరుప్రజలు స్వాభావికముగ కష్టమును సహించువలవాటుగలవారు తమకుగల కష్టనష్టములేవో యితరులతో చెప్పుకొను శక్తిలేని మూగజనులు తమ అయోగములకు కారణమెరుగని విద్యాహీనులు జాగీర్దారులేమి యేలిక యనిననుకొనువారు ఇట్టిరైతులోక పశువులవలెనే పటేలు పట్వారీలు జాగీరధికారులు మేపరులు మేపరులెట్లుండ తలంచినను, యెటు త్రిప్పినను, యే మాయపెట్టినను, తదాజ్ఞానుసారులై వర్తించవలసినదే మాతమాటాడరు

ఇక జాగీర్దారులలో రైతులందరు తమవలనను తమదయవలననే జీవించుచున్నారని తలచెదరు వారినిని, మాన ప్రాణములకు తామే అధికారులమనుకొనుచు తమ సుఖసౌఖ్యములకు తమభోగ భాగ్యములకును బీదమూగరైతులెంత ప్రయాసపడిరను యోచించరు వీరికి అట్టి ప్రజలకష్టము లెంతమాత్రము గోచరించవు, జాగీర్దారులలో అనేకులు రైతుల శ్రేయోభిలాషులు లేరని నుడువవీలులేదు కొల్లాపురసంస్థానములో శ్రీ శ్రీరాణీ గారు తమరైతులకు ప్రతివిషయమందును ఖాల్సాతో పాటు అమలు జరుపుచున్నారు ఇటులనే మరి కొన్ని జాగీరులలో జరుగును అయినను అనేక జాగీరులలో [illegible] యిది విచారణీయాంశము మిక్కిలి [illegible] జాగీరురైతులు యింకెట్టు కాలముండుగూడ జాగీర్దారుల [illegible] కాకపోవుట మిక్కిలి అన్యాయము.

దయాళువులగు మహాఘనతవహించిన నిజాం ప్రభువరేణ్యులు యేతీరుగ తమయనుంగు ప్రజలమీద దయవహించుచున్నారో అవిధముగనే ప్రభుభక్తి పరాయణులగు జాగీర్దారులుగూడ రైతులపైన దయవహించుట సముంజసము లేకున్నచో ప్రభువులవారి కోపమునకు గురికాకమానరు. కావున ఖాల్సాతో పాటు తమరైతులకు ఖుష్కీకి ౧-౪-౦ వంతునను తరికి ౦-౬-౦ చొప్పునను, పన్నును తగ్గించవలయును ఇదే గాక యేజాగీరులోనైతే చుట్టుపక్కల ఖాల్సా గ్రామముల కంటె భూమిపన్ను యెక్కువగానున్నదో దానిని తొడచేసి తక్కువచేసి బీదరైతుల కష్టములను తొలగించుట జాగీర్దారుల ప్రధానకర్తవ్యము

రైతులు గమనించవలసిన విషయము లనేకములు గలవు. జాగీరులన్నియు నిజాం ప్రభుత్వమునకు లోబడినవగుటచే మహాఘనతవహించిన నిజాం ప్రభుత్వమువారి ఉదారాశయముల కనుగుణ్యముగ పన్నునుగాని అధికారమునుగాని జాగీర్దారులకుగలదు తమ యిష్టానుసారము రైతులను పీల్చి పిప్పిచేసి పింగపరచు ప్రచండమైనయధికారము జాగీర్దారుల కెంతమాత్రమునులేదని రైతుసోదరులు తెలుసుకోవలయును. కావున యేజాగీరులో ఖాల్సాప్రకారం రకమును తగ్గించక పీడించి వసూలు చేయుచున్నారో అట్టి రైతులు తొందరగా జాగీర్దారులకు ప్రార్థనాలకముగ వినయతతో వినతోపాటు [illegible] నొక్కి [illegible] మొదలిడినను జాగీర్దారులు కరుణించనియెడల తమ కష్టసుఖములను విపులముగ మహాఘనతవహించిన నిజాం ప్రభుత్వమువారికి, అనగ [illegible] గారికి, [illegible] గారికి, కాక అవ్వల్ తాలూకదారులగారికి గాని ప్రార్థనాలకముగ తెలుపుకోవలయును. అట్టి వినతిపత్రము (దరఖాస్తు) యొక్క ప్రతులొకటి గోలకొండపత్రికకుగాని లేక నిజాంరాజ్యములోని మరియేదో పత్రికకుగాని పంపుకోవలయును. వీనివలన లోకమునకును ప్రభుత్వమునకును మీకష్టమువిన్నవించుట తెలియగలవు. ప్రభుత్వముగూడ పరిపాలించు మీకష్టము తీరగలదు రైతులు నోరుమూసుకొని యెంతకాలము యిట్లు బాధలనుభవించుచుండగా విచారణ చేయువారెవరు? ఆ[illegible]

మహాఘనతవహించిన నిజాం ప్రభుత్వమును స్తుతించుచు ముగ ప్రార్థించుచేయుచున్నను జాగీరుప్రజలు భూగాలు కష్టపడువారేగాని చెప్పుకొనలేరు. కనుక ఖాల్సారైతులకువలెనే జాగీరురైతులకుగూడ సౌకర్యమొసగవలయునని, తామతిదయార్ద్రతతో జాగీర్దారులుగూడ రకమును తగ్గించగలరని అనుమానరహితముగ, అందరికి తెలియునటుల ప్రకటించవలయును

ఈవిధముగ పాలించనిచో యెక్కువిరాజితమైన నిజాం రాజ్యములోపల జాగీరురైతులు దుర్భర కష్టజీవులై యుండురు ఇది రాజ్యమునకు గొప్పకళంకమగును కనుక దేవీయవిజాయి గూడ ప్రకటింపదగినవిషయముగాక!!—జాగీరువగనమస్తా జాగీరు, వర్ణాలని నా యభిప్రాయము.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము

ఎన్నికలు జరుప అభ్యర్థులు

ఒక సభ్యునికి జవాబు

ఒకసభ్యునుగారు తమకు పంపిన కరపత్రముపూర్తిగా చదివి అర్థము చేసుకున్నట్లు కనుపడదు వార్షికోత్సవమునకును, ఎన్నికలకును గలభేదమును గమనింపనట్లున్నది ఆరానవమాధు అయ్యగారు వార్షికోత్సవసభకు అధ్యక్షులుగా ప్రాయబడియున్నదికాని ఎన్నికలసభకు కాదు అయినను ఆరవవారినుండియు మహారాష్ట్రులనుండియు అన్య సంస్థలకు సహాయమపేక్షింప వచ్చును. చందా ఇచ్చి సభ్యులుగా నుండవచ్చును. భూరివిరాళముల నొసంగవచ్చును కాని అధ్యక్షులకు పనికిరారా?

ఇట్లు

ఒకసభ్యుడు

ఈనాటిసబ్బులలో ప్రధానమైనది

దిల్బహారుసబ్బు (రిజిస్టర్డు)

ఉత్కృష్టమైన గుణము, అఖండమైన పరిశుద్ధి, యిందులో చేర్పబడిన శ్రేష్ఠములైన వనమూలికలు, ఈసబ్బును అన్నిరకముల చర్మములకును ఎంతో అనుకూలపరచుచున్నవి. పట్టువలె మృదువైన నురుగు నిచ్చునదగు దీనినురుగు మీకు క్రొత్త యుత్సాహము నిచ్చుటయేగాక మీచర్మమునకు మృదుత్వము నిచ్చి స్నానసుఖమును ఎక్కువ చేయును. దీని పరిమళము అతిమనోహరమైనది.

వి. పి. చార్జి ప్రత్యేకము. వెల 3 బిళ్లలుగల పెట్టె 1కి రూ ౧-౦-౦

కామినియా మంచు

గొప్పచరాలంకారము

ఇది నిర్దోషమైన చర్మవస్తువు. దీనితో మర్దనచేయుటవలనచర్మము అద్భుతమైన మనస్ఫుగలిగి మచ్చలులేక అందముగా నుండును. ఇది యౌవనప్రకాశమును గనుపింపజేయును. మీచర్మముయొక్క అందమును ఎక్కువచేసికొనుటకు దీనిని ఉపయోగింపుడు.

వి. పి. ప్రత్యేకము వెల బుడ్డి 1కి ౧-౪ అణాలు.

సోలు ఏజెంట్లు:— ఆంగ్లో యిండియన్ డ్రగ్ అండ్ కెమికల్ అండ్ కో;

285 జుమ్మామస్జీదు, పోస్టుబాక్సు నెం 2082, బొంబాయి.

REGISTERED TRADE MARK MESSRS READY & CO

అత్యద్భుత కుష్ఠురోగనివారిణి (రిజస్టర్డు)

గుణములేదని రుజువుచేయువారికి రు 1000 లు బహుమానము

౨౦ సంవత్సరములయొక్క కొత్తదిలేక గాని రకముల కుష్ఠువ్యాధులు బొల్లి యేస్థితిలో ఎంతకాలము నుండి యున్నను గ్యారంటీగా బాగుచేయబడును. మాచే యీమాత్ర 1000 మంది రోగులు బాగుచేయబడిరి గోవాపీలోను సింగపూర్ మకావా బర్మా బెంగాల్ ఉత్కళ మొదలగు దేశములనుండి రోగులు మాప్రత్యేకశాఖనుపయోగించి పూర్ణారోగ్యమును పొందుచున్నారు రాలేనివారు తమయొక్క స్థితిని పోస్టుద్వారా మందులను తెప్పించుకొని సేవించి ఆరోగ్యమును బడయుచున్నారు సవాయి గడ్డలు మొదలగు సుఖవ్యాధులకు మాయొద్ద గ్యారంటీ ఔషధములున్నవి. ఎంతకాలమునుండి పట్టియున్న వ్యాధియైనను గాని దినములలో మానును

రతివిజయం మాత్రలు —యీమాత్రలు సేవించినంతనే వీర్యము ఘంటలుకొలది అపియుట్టి మదవతియైన స్త్రీసంగమొనరించు శక్తిగలుగును. కేటలాగులు అన్ని భాషలలోను ఉచితము

పూర్తి వివరములకు — రెడ్డి అండ్ కంపెనీ (రిజస్టర్డు)

గోపాలపురంపోష్టు వయా కొత్తపేట తూర్పుగోదావరిజిల్లా,

మాంసము తినవచ్చునా లేదా?

(చిత్రగుప్తుడు)

[illegible]

సర్వభూతసృష్టికి మూలకారణ Relative [illegible]

[illegible] Survival of the fittest [illegible]

[illegible]

రఘునాథ్ మల్ బ్యాంకు

[illegible]

		రూ. అ. పై
[illegible] (౧౦౦కి)	[illegible]	[illegible]
[illegible] (౧౦౦కి)	,,	[illegible]

[illegible] బజారు ధరలు

[illegible]

వెండి

[illegible] (తులము ౧౦౦కి)	రూ. [illegible]
మొదటి రకము	రూ. [illegible]
రెండవ రకము	రూ. [illegible]

బంగారు

[illegible] (తులము ౧కి)	రూ. [illegible]
మొదటి రకము	రూ. [illegible]
రెండవ రకము	రూ. [illegible]

ఎంతపని చేస్తివే చింతపులుసా

(చింతపులుసు లెక్చర్)

ముల్కీల నామార్థాలు చేస్తివి!

ముల్కీ స్త్రీలను గర్వింప చేసితివి!!

ఉస్మానియా విశ్వవిద్యాలయము ప్రొఫెసర్ గారు [illegible] ఎం. ఏ. [illegible]

[illegible]

అయితే చింతపులుసు ప్రొఫెసర్ గారు [illegible]

[illegible]

గోలకొండ పత్రిక

శ్రీముఖనామ సం॥ర మార్గశిర బ౹౹ ౧౨

గురువారము

జాగీరు ప్రజలు, పన్నుల భారము

సాధారణముగా సంస్థానముల ప్రజలు అభివృద్ధిలో నున్నారనియు, సంస్థానములలో ప్రజాపీడనము విశేషమనియు బ్రిటిషు ఇండియా ప్రజలలో వాడుకగా అనుకొనుచుందురు. ఇట్టి విమర్శనకు గురియగు సంస్థానములు లేవని చెప్ప అనుకొనుట అసంభవము. మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు తమసంస్థానమునకు ఆధిపత్యము నిచ్చించుటకై అనేక విధముల ప్రజలను మెప్పించియున్నారు. పల్లెలలో వెట్టిచాకిరిబాధను నివారించుటకై ప్రత్యేకఫర్మానా మూలముగా ప్రతిఫలము లేయక బలాత్కారముగా పనిచేయించుకొనుట దోషమని శాసించినారు. విద్యాశాఖలను ముల్కీలలో నిరుద్యోగసమస్య వ్యాపింపగా వానిని తీర్చుటకై ప్రత్యేకమైన ఫర్మానా ఒసంగబడెను. ప్రభుత్వమువారు మహమ్మదీయులయెడ విశేష పక్షపాతము జూపుచున్నారని ఒక అసంతృప్తి వ్యాపింపగా తన్నివారణకై ఒసగబడిన ఫర్మానా అట్టిభేదభావము ప్రభువుగారికి విరుద్ధమైనదేయని విశదపరచినది. రెండుమూడేండ్ల ఆర్థికమస్థితి చేబాధపడుచున్న భీదరైతులను కృంగిపోకుండ చేయుటకై ప్రభువుగారు గతసంవత్సరంలో బరాయించాయుంచిన నాల్గవవంతు ఆపేక్షనేగాక జరుగుచున్న ఫసలీ ఆబికేస్తు నాల్గవభాగమును ఖరీదుకిస్తు భావ భాగమును గూడమాఫ చేయుటకు ఆజ్ఞయచేసియున్నారు.

ఈవిధముగ మ. ఘ. వ. నిజాంప్రభువుగారు ప్రజలననురక్తులజేయుచు ప్రజలలో అశాంతి అతృప్తి పుట్టకుండునట్లు తమ సంస్థానమును కాపాడుటకై యత్నించుచుండ ఆరాష్ట్రమునందలి జాగీరుదారులు తద్విపరీతముగా వర్తించుటవలన ప్రభువుగారి ఆశయమునకే భంగము కలుగవచ్చును. కాబట్టి జాగీరుదారులు ప్రభువుగారికి సహకారులుగా నుండుటకుగాను తమజాగీర్లలోగూడ మాల్గుజారీకములలో ఉదారముగా మాఫీలను అనుగ్రహింపవలసియున్నది. ప్రభువుగారి ఆజ్ఞవెంటనే జాగీర్దార్లుకూడ అట్టి ఆజ్ఞను ఒసగియున్నయెడల అది వారిప్రభుభక్తికే నిజమైనచిహ్నముగా నుండెడిది. ఇప్పటికైనను వారు త్వరపడవలసియున్నది.

సాధారణముగా జాగీరులలో ఇప్పటికే రైతులస్థానము మ. ఘ. వ. నిజాంప్రభుత్వమువారి ఖాలాసాలోకంటెను హెచ్చుగానే యుండుటయేగాక ఒకపద్ధతి ఒకరీతిలేక నిమిషనిమిషమునకు భయముకలిగించు స్థితి యేర్పడియున్నది. ఈరెంటితో ఆర్థికమస్థితి చేరుటవలన రైతులెంత కృంగిపోయి ఎంతనిర్వీర్యులైయుండురో అతిశయోక్తిగా చెప్పుటకు వీలులేదు. నిస్సారులైన రైతులవలన జాగీర్దారులకే నష్టము. కాబట్టి తమ సొంతలాభమును జూచినను జాగీర్దార్లు ప్రస్తుత ఆర్థికమస్థితిబాధనుండి తమ రైతులను తప్పించుటకై భూమిశిస్తుల మాఫీ విషయమున త్వరపడవలసియున్నది.

ఈసందర్భమునసే మరియొక విషయము గలదు. ఇప్పుడు జాగీర్దారులనుండి వారనుభవించు అధికారములను ఒక్కొక్కటిగా లాగివేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ఈమధ్య జాగీర్లలో పోలీసుఅధికారము సంతయు నిజాంప్రభుత్వము యిలాకాపోలీసువారి క్రిందికే వెచ్చుచున్నది. తత్కారణముతో జరుగుచుండిన చిక్కులు ఇంకను నిర్ణయములు. ఈవిధముగ కాలగతియొక్క బలమునకు జాగీర్దార్లు తమకు లొంగిపోవలసివచ్చును. కాబట్టివారు ముందే వివేకముతో ఉదారముగా తమప్రజల సంతోషమే తమసంతోషమని భావించి తదనుసారముగా వర్తించినయెడల వారికారవము స్థిరమైయుండగలదు.

ఇప్పటికే కొందరు జాగీర్దార్లు న్యాయవిషయమునకు వారిని అభినందింపవలసియున్నది. శ్రీ. శ్రీ. జటప్రోలు మహారాజాగారు తమ సంస్థానములో జరీతాబికెస్తులలో రూపాయ ౧కి ౪ అణాల చొప్పున మాఫీ యిచ్చియుండుటయు నవాబ్ ఫకర్ నవాజ్ జంగ్ బహద్దరుగారు తమ జాగీర్లలో మెప్పు దేశములకు రూపాయ ౧కి ౨ అణాలవంతునను పెట్టుపట్టములు గలసియున్నను ప్రదేశములలో రూపాయి ౧కి ౩ అణాలవంతునను మాఫీ యిచ్చియుండుటయు ప్రశంసనీయమైన విషయములు. ఇదేమార్గమును తక్కిన జాగీర్దార్లు సంస్థానాధిపులును అనుసరించి ప్రజలను ఆలస్యములేక సంతృప్తిపరచగలరని విశ్వసించుచున్నాము.

సారువలో శిష్యుడు స్నానముచేయుచు ఏడుచుచుండెను. గురువుగారు భయముపుట్టునట్లు "ఒక పీకుగా చంపేస్తాను, గలభా చెయ్యకు" అనిరి.

శిష్యుడు:—నన్ను పీకుగ అంటేనే కదండీ ఇంతేందుకు చంపేసేది.

స్థానిక వార్తలు

మహమ్మదీయ యువతిని చెరపగోరిన నేరము

కేసును [illegible]

[illegible] మహమ్మదీయ యువతిని చెరపగోరిన [illegible]

[illegible]

(సశేషం)

[illegible] (తిన్నూరము)

[illegible]

[illegible]

[illegible]

చ్చిరి శ్రీయుత వి. కే. తప్ వసేకవద్దని వైపునుండి ఫైనల్ మ్యాచిలో ఒకేతడవ ౧౫ ఫాయింట్లు చేసిన శ్రీయుత ఆర్. కే. గ్లాండేరిగారికి స్పెషల్ చాంపియన్‌కప్పు శ్రీయుతయస్. యన్. రెడ్డియు ఏ. ఖ్వారిస్టరుగారి వైపునుండి మహాకాలి క్లబ్బు క్వాడ్రిగూడెం టీముకు కప్పు బహుమతిగా ఒసంగబడిరి క్రిక్కెట్టుమండలి కంధసాలలోట వైపునుండి శ్రీయుత యస్. వి. గంధే ప్రసిద్ధికెంచిన ఆటకాడు వీరికిని బహుమతి ఒసంగిరి బహుమతి పంచినతర్వాత రాజాకొత్వాలుబల్దాగారు ఈ క్రిందివిధముగా ఉపన్యసించిరి — నేను యీ ఆటను చూచుటకు ముందు దీనిని అంత గొప్పగా భావించలేను ఇప్పుడు భావించక తప్పినదికాదు ఇటీపము చాల ప్రమాదముగా ఉండును చాలా బలము కావలసియుండును మరియు చాలా విశాలముగల మైదానము కావలసియుండును కెలగల వస్తువులను వుంచవలయును ఇక ముందు కాబోవుటూర్నమెంటుతో తమతమ శక్తిసామర్థ్యములతో సాధ్యమైనంతవరకు పోరాడవలెను మిక్కిలి చురుకుగలవారు ఆల్‌యిండియా టూర్నమెంటు భోలాపూరునకు పోవుటకు అర్హులుగా వుండవలెను యీవిధముగా ఉపన్యసించి నాంపల్లిటీము తర్ఫీతు చేసినవారికి చాలా కృతజ్ఞత ఒనర్చిరి తర్వాతసభ ముగింపబడెను

—

నిజాంరైల్వే రీక్రియేషన్ క్లబ్బు

—

సాంవత్సరిక క్రీడల పందెములు

—

సర్ అక్బర్ హైదరిగారి ప్రోత్సాహము

—

మ. ఘ. వ. నిజాం సంస్థానపు రైల్వేవారి సాంవత్సరిక క్రీడల పందెములు డిశంబరు ౯ శనివారము మధ్యాహ్నము రైల్వే రిక్రియేషన్ స్థలములో జరిగెను రైల్వే శాఖలోనుండు ఉద్యోగులు చాలామందియు ఇతరప్రజలుకూడ చూచుటకు వచ్చియుండిరి

వచ్చిన అతిథులలో సర్ ఆక్బర్ హైదరీగారి సతీమణియు మెల్లీస్ దొరగారును వారి సతీమణియు ముఖ్యులు. రైల్వే డిపార్టుమెంటులో వివిధములగు ఉపశాఖలలో పనిచేయు ఉద్యోగులు తమతమ ఉపశాఖలకై పట్టుదలతో పోటీజేసిరి నిజాం రైల్వే పనివాండ్రను ఆల్ ఇండియా రైల్వేపందెములకు తయారుచేయు ఉద్దేశ్యముతో ఈసారి కొత్త అంశములు చేర్చబడెను ప్రోగ్రాములో ౨౨ అంశములుండెను వాటిలో చాలా ముఖ్యమైనవాటిలో ౧ మైలుదూరము పరుగెత్తు పందెమొకటి అందులో ఇంజనీరింగు శాఖకుచెందిన మర్దన్య మొకటి తరగతిలో గెల్చెను ౩ మైళ్లదూరము పరుగెత్తుపందెములో ఒమార్ ఖాన్ మొదటితరగతిలో నుత్తీర్ణుడయ్యెను

పందెములు పూర్తిఅయినతర్వాత మెల్లిస్ దొరగారు తమ ఉపన్యాసములో హైదరీగారికిని వారి సతీమణికిని ఆచటికి హాజరైనందుకు సంతోషము తెలిపి పందెములు జయప్రదముగా ముగియుటకు ఏర్పాట్లు జేసియుండిన రైల్వే రిక్రియేషన్ క్లబ్బు కమిటీకిని ఉద్యోగులకును ముఖ్యముగాపందెముల కార్యదర్శియగు బ్రూక్‌స్లెన్ గారికిని, జనరల్ కార్యదర్శియగు బాక్సల్ గారికిని కృతజ్ఞతను తెల్పిరి. మరియుక్లబ్బువారు ఇంతవరకు సాధించిన దానిని గూర్చి ప్రశంసించిరి వాకీ విషయములో

క్లబ్బువారు పుంగాఫ తెమైదానపు టూర్నమెంట్లో షీల్డు గెల్చియున్నారు మొదటిసారి ఆలిండియా ఇంటర్ రైల్వేహాకీ టూర్నమెంటులో మంచిగానే ఆడిరి లోకోమోటివ్ ఇంజనీరింగు వర్కుషాపు పనివాండ్రు ఫుట్బాలు ఆటలలో శ్రద్ధజూపిరి టెన్నిస్ బాడ్మింటన్ ఆటలుకూడ పూర్వమందు ఆకరజేయుచుగానే యుండెను ఆలిండియా రైల్వే అత్లెటిక్ పందెములలో నిజాం రైల్వే నాల్గవ స్థానము పొందెను

ఇట్లు ప్రశంసించిన పిమ్మట బాప్టిస్టుగారు గెల్చినఆటగాండ్రను అభినందించి బహుమతుల ఖర్చులను భరించినందుకు రైల్వే సమా కమిటీకి కృతజ్ఞతను దెల్పిరి హైదరీగారి సతీమణిని బహుమతులను పంచిపెట్టుడని కోరి మెల్లిసుగారు తమ ఉపన్యాసమును ముగించిరి

హైదరీగారి సతీమణి బహుమతులను పంచిపెట్టిన అనంతరము సర్ అక్బర్ హైదరీగారు సంగ్రహముగా ఉపన్యసించిరి తనసతీమణికి బహుమతులనిచ్చుట కవకాశ మిచ్చి గౌరవించినందుకు హైదరీగారు మొదట మెల్లీసు దొరగారికి కృతజ్ఞతను దెల్పిరి తర్వాత మధ్యాహ్నము జరిగియుండిన పందెములను మెచ్చిరి నిజాం రైల్వే పనివాండ్రు ఆలిండియా రైల్వే పందెములలో పాల్గొని మొదటి తరగతిలో జయింపవలసినదని ప్రోత్సహించి హైదరీగారు ఉపన్యాసము ముగించిరి,

మధ్యాహ్నమంతయు హైద్రాబాదు జిల్లా పోలీసు బ్యాండు వాయిద్యముతో హాజరుగానుండెను „భగవంతుడు రాజును రక్షించుగాక అను కీర్తనతో పందెములు సభయు ముగిసెను

—

డాక్టరు రవీంద్రునికి స్వాగతము

—

ఈ బహమన్ సన్ ౧౩౪౭ ఫ

౧౧-౩ గంటలకు పొగబండి సికింద్రాబాదు స్టేషన్‌కు చేరెను ఆబండిలో రవీంద్రనాథ టాగూరు గారు హైద్రాబాదునకు దయచేయగలరని వేలకొలది జనులు గుమిగూడియుండిరి బండిరాగానే డాక్టరుగారి డబ్బాకొరకై జనులు వెదకులాడిరి చివరకు చప్పట్లు కొట్టినతర్వాత డాక్టరు గారి డబ్బా తలుపు తెఱవబడెను అజానుబాహులుగల విగ్రహము మిక్కిలి పొడవుగల తెండితీగెలవలె తెల్లగడ్డము చూచి వీరే డాక్టరుగారని తెలిచిరి, శ్రీయుత రామస్వామియను గారి కోరికప్రకారం డబ్బానుండి బయటికి వచ్చిరి డాక్టరుగారిని చాలాజనులు పూలదండలతో నింపివేసిరి డాక్టరుగారి చిత్రలేఖనముకూడా తీసుకొనిరి తరువాత పొగబండి నాంపల్లి స్టేషనువైపు వచ్చెను ఈ బహమన్ సన్ ౧౩౪౭ ఫ రోజు సాయంత్రం ౪ గంటలకు డాక్టరు రవీంద్రనాథ టాగురుకాశ స్టేషన్ నాంపల్లి దయచేసినారు నవాబు సర్ అక్బర్ హైదర్ నవాజుజంగు బహదురుగారు స్టేషనులో ఎదురించి మర్యాదగావించిరి ౩ గంటలకే డాక్టరుగారి నిరీక్షణ చేయుచు చాలామంది సర్కారీ ఉద్యోగస్థులు ఉండిరి పొగబండి ౩-౩౦ గంటలకు వచ్చుటకుబదులు ౪ గంటలకు రాబడెను సర్ అక్బరు హైదరుగారు డాక్టరుగారిని వెంటబెట్టుకొని (గేటుహౌసునకు) తీసుకొనిపోయిరి డాక్టరుగారు ౧౫ బహమన్ వరకు యిక్కడనే వుండెగలరు

—

ఉద్యోగి యింటిలో దొంగతనము

నారాయణస్వామి అను మకానముదారు సాకిన్ జేలా చందూలాల్ మహరాజా బహదురు దేవిడీ సమీపమున ౧౫ ఆబాన్ సన్ ౧౩౪౨ ఫ రాత్రి ౧-౩౦ గంటలకు మీర్ జాఫరుఖాన్ ఉద్యోగస్థుని యింటిలో దొంగతనముచేసెను ఇతనిని శ్రీనివాసరావు ఇన్స్పెక్టరు (సఫాయి) గారు పట్టుకొని పోలీసులకు వశపరచిరి దానిపై పోలీసు న్యాయస్థానమున ఋజువుపరచుటచె మూడవ న్యాయాధిపతి సాహెబ్‌గారు నేరస్థునికి సం॥ రం జైలుశిక్ష ౨౦౦ రూపాయీలు జుర్మానా విధించిరి.

అహమదాబాదు కాలికో జూబిలి అండ్ అసర్వా

మిల్లుగుడ్డల అంగడి

౨౧౧౦ - ౨౧౧౧, పత్థర్‌గట్టి, హైదరాబాదు . దక్కన్

వద్ద

కొంచెము తొంగిచూడుడు.

అక్కడ చేతిరుమాలులు మొదలుకొని గొప్పరకపు కోటుగుడ్డలు, షర్టుగుడ్డలు, సూటుగుడ్డలు చీరెలు, సాటెలులు, వాయిలులు, శాటిన్ డ్రిల్లులు తువాలాలు, లాంగ్‌క్లాథ్‌లు,పాప్లిన్లు. ధోవతులు, మల్లులు, ప్రక్కగుడ్డలు, డ్రిల్లులు, కుట్టుదారము, ఉండలు, పంచెకోలలు—

ఇవన్నియు చాలాక్రొత్తరకములలోను మేలురంగులలోను దొరకును

స్వచ్ఛమైన స్వదేశీగుడ్డలను కొనుడు

యస్. నానాలాల్ అండు కో.,

సోల్ సెలింగు ఏజంట్లు,

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

స్థాపితము 1923

హైదరాబాదు బ్రాంచి ఎడ్వైజరీబోర్డు మెంబర్లు.—

(1) దివాన్‌బహద్దుర్ ఎస్ అరవముదయ్యంగారు (ఛైర్‌మన్)

(2) ధర్మవీర్ వామన్నాయక్ గారు

(3) దేశముఖు పింగిలి కోదండరామరెడ్డిగారు

(4) దిన్షా. డి. ఇటాలియాగారు

(5) సేఠ్ బలదేవదాస్‌గారు

డిపాజిట్లమీద వడ్డిరేట్ల వివరము —

కరారు సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు	నూటికి	రూ ౪
హాలీ సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు	,,	,, ౩½
కరారు కర్రెంటు ఎకౌంట్లు	,,	,, ౨
హాలీకర్రంటుఎకౌంట్లు (నవంబరునుండి ఏప్రియల్ వరకుమాత్రమే)	,,	,, ౨
ఫిక్సడ్ డిపాజిట్లు ౧సంవత్సరమునకుగాని ౨సంవత్సరములకుగాని	,,	,, ౪

బ్యాంకు ఉదయం ౧౧గంటలనుండి తెరచియుండును

రావుల సుబ్బారావు

(ఏజంటు)

సంస్థానములు, జాగీరులలో మాఫీలు

ముసల్మానువిడాకులచట్టము (చిత్తు)

హైదరాబాదు శాసనసభలో కరీలుజ్జామాన్ సిద్దికీ గారు ముసల్మాన్ స్త్రీలకు విడాకుల హక్కునిచ్చుటకై చిత్తు చట్టము నొకదానిని ఏర్పరచి శాసనసభలో ప్రవేశపెట్టియుండిరి కదా! దానికి ఉత్తర హిందూస్థానమందలి ఉర్దుపత్రికలు బలమునిచ్చుచు అనుకూలముగా చర్చించుచున్నవి త్వరలో కొందరు ఉలేమాల కమిటీకూడా చేరి దానిని చర్చింపగల దు మదర్సా నిజామియాయొక్క ప్రాతవిద్యార్థులు యింత కుముందొకసారికూడ బిల్లువిషయమై చర్చజేసిరిగాని ఏతీర్మానమునూ చేయనందువలన బిల్లునుగూర్చి విచారించుటకై మరి యొకసారికూడ కూడనున్నారు హైదరాబాదు హైకోర్టు వకీలగు ఇమ్దాద్ హుసేనుగారు స్థానిక న్యాయవాదులను ఒకచోట సమావేశ పరచుచున్నారు.

మోటారు ప్రమాదము

వర్తకునికి ౨౦౦౦ జరిమానా

మొమినాబాదుకు చెందిన ధనికుడగు నొక వర్తకునికి హైదరాబాదు నగర ప్రత్యేక మేజిస్ట్రేటుగారు రూ ౨౦౦౦ ల జరిమానా విధించినారు. మొకద్దమా ఏమనగా కొన్ని రోజుల క్రిందట ఆవర్తకుడు అజాగ్రత్తగా మోటరును అతివేగము తో నడిపినందువలన ఒక స్త్రీ ఎత్తుకొనిపోవుచున్న శిశువు నకు దెబ్బతగిలెను వారు అఫ్జల్‌గంజ్ ఆసుపత్రికి తీసికొని పోయిరి. పిల్లవాడు చనిపోయెను.

బాలుడు యలెక్ట్రిసిటీవలన మరణించుట

తిరుమలగిరిలో ఒక బాలుడు ఎలక్ట్రికు ఆఫీసువారి యలె క్ట్రీకుతీగెలో తగుల్కొనియుండిన ఒక గాలిపడగను తీసివే యుటకు ప్రయత్నించబోగా ఉతనికి షాకుతాకి మూర్ఛవచ్చె ను. వెంటనే అతనిని కొ ఇయ్యం ఆస్పత్రికి గొనిపో యిరిగాని ఆతడు జీవింపలేదు తిరుమలగిరి పోలీసువారు పం చనామా జరిపి శవమును బాలునితల్లిదండ్రులకు వశపరిచినారు

సంతోషమయిన వార్త యేమన సంస్థానములలో, జాగీరులలోకూడ మాఫీ యివ్వబడినది, వీరియందుకూడా రైతుల అభిమానములపై దృష్టిఉంచి మాఫీలు చేయుట మొదలు పెట్టినందుకు మిక్కిలి ఆనందము. యిదివరలో ఒకసమాచారముకూడా ముద్రించబడెను. అందులో నవాబు ఫఖురు నవాజుజంగు బహద్దరుగారి యొక్క జాగీరులో ఖుష్కీ సేద్యము మాత్రమే- అగు భూములకు రూపాయి ౧కి రెండుఅణాలు కొన్ని గ్రామాదుల లో రూపాయి ౧కి నాలుగుఅణాలు మాఫీయిచ్చినట్టుల తెలుపడినది.

మరియు రెండవసంతోష మేమన శ్రీమతి జటప్రోలు సంస్థానపు రాణీగారు తమ స్టేటులో ఒకేసారి కాస్తుకాగల భూములకు వానకాలము, వేసంగికూడా రూపాయి ౧కి నాలుగు అణాలుచొప్పున యిసుకభూములకు రూపాయి ౧కి రెండుఅణాలు ప్రకారం మాఫీఅమలుచేసి యీ సంవత్సరం మాల్గుజారీ మతాలబా అదేప్రకారం అమలు జరుపగలందుకు ఆజ్ఞ ఇచ్చిఉన్నారు. శ్రీమతి రాణిగారు గవర్నమెంటుకు సం॥ రమునకు ౨౧౦౦౦ చెల్లించవలసి యున్నను రైతుల యెడ ఇంత కనికరముపూనుట చాలా సంతోష కరమైనవార్త అయియున్నది.

[రయ్యతు]

డాక్టర్ లతీఫ్ సయ్యద్‌గారి ఉపన్యాసము

గత శుక్రవారము హైదరాబాద్ పై యం సి ఏ వద్ద డాక్టర్ లతీఫ్ సయ్యద్. యం బి. సి హెచ్ బి గారు సరిగా భోజనముచేయు విషయమును గూర్చి ఉపన్యసించిరి. వారు ముఖ్యముమీద చెప్పిన విషయము ఏమనగా

ఫోజనపదార్థములలో క్రొవ్వుపదార్థములు, ప్రోటీన్లుస్టార్చి హైడ్రేట్లు మొదలగునవన్నియు మన ప్రాణశక్తికి అవ సరమగునంతవరకు ఉండు పదార్థముల నన్నిటిని పాడచేసెను, వరియన్నము తినువారలకు గోధుమలు అన్నము సేవించుట మంచిది, ఇటులే మరికొన్ని ముఖ్యవిషయములు వారి ఉపన్యాసమందు చెప్పబడెను. వాటిని మరియొకసారి వివరముగా తెల్పెదము

డాక్టరు రవీంద్రనాధ టాకూరుగారి ఉపన్యాసము

ఉస్మానియాకళాశాలవారు ఇట్లు తెలుపుచున్నారు:—

డాక్టరు రవీంద్రనాధ టాకూరుగారు రాజారాయరాయాను మహారాజా సర్ కిషన్‌ప్రసాద్‌గారి దర్శనము నిమిత్తము నగరమునకు దయచేసిరి. వీరు కళాశాలవారి ప్రోత్సాహముచే ఆ ఉన్యాసమలో టౌనుహాలులో ౧౨ బహమన్ సన్ ౧౩౪౩ శ్రీ వారం ౬-౩౦ గంటలకు సాయంత్రమునకు ఉపన్యసించ గలరు

మహారాజా బహద్దర్‌గారి నగరులో దొంగతనము

౬-౦ సంచిక స్థానికవార్త ,,మహారాజా బహద్దరుగారి నగరులో దొంగతనము'' తరువాయి క్రిందివిధ తెలుపబడుచున్నది

ఇదివరకు అరెస్టు చేయుటవరకే తెలిసియుండెను. నేరస్థులకు న్యాయస్థానమున రుజువుపరచిరి. వారల కింద సెక్షను ఫౌజ్దారీ (తాజీరాతు ఆసీఫా) క్రింద నవాబు సర్దారుయార్‌జంగు బహద్దరు (నాజం ఫౌజ్దారీ) గారు యిరువురికి చెరి ౬-మాసములు శిక్షవిధించిరి.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము

వార్షికోత్సవము—ఎన్నికలు

---

14 వ డిసెంబరు 1933 [11-3-1343] గురువారము సాయంత్రము ౫॥ గం. రెసిడెన్సి బజారునందలి నిలయమందిరమున నిలయపు వార్షికోత్సవము జరుపబడును. సంగీతము ప్రహసనము ప్రదర్శింపబడును.

దివానుబహద్దరు యస్. అరావముదయ్యంగారు, బి ఏ. బి యల్ ఎం, బి. ఇ అధ్యక్షతవహింతురు. అందరును దయచేయ ప్రార్థితులు.

వార్షికోత్సవము ముగిసినతరువాత నిలయపు సభ్యుల్లా సమావేశమై నిలయపు 33 వ సంవత్సరమునకు కార్యనిర్వాహకవర్గము నెన్నుకొనెదరు. నిలయపు సభ్యులందరు దయచేయ ప్రార్థితులు.

హైదరాబాదు దక్కను } ఇ. సీతారామారావు, ఎమ్. ఎస్సి
8-12-1933 } గౌరవకార్యదర్శి

ఎంపైరు ఆఫ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడు

సం॥ ౧౮౯౭ లో స్థాపితము

౧౯౩౨ మార్చి తే ౧ ది కి ముందు క్లైములగు పాలసీలపైన ఏర్పడు ఇంటరిమ్ బోనసులు క్రిందివిధమున వృద్ధిచేయబడినవి.

యావజ్జీవితపు భీమాయైనచో	యండోమెంటు భీమాయైనచో
సంవత్సరమునకు	సంవత్సరమునకు
రూ ౧౦౦౦ లకు రూ ౧౬	రూ ౧౦౦౦ లకు రూ ౧౪ లు
హెడ్డాఫీసు	అలమ్‌భారుచా
యంపైరాఫ్ యిండియాలైఫ్	అండుకంపెనీ
బిల్డింగు బొంబాయి	మానేజర్లు
Head Office	
EMPIRE OF INDIA LIFE	ALLUM BHARUCHA & Co
Building Bombay	Managers

Apply for prospectus to

ప్రాస్పెక్టసు మొదలగువివరములకు క్రింది చిరునామాకు వ్రాయుడు

వి. యన్. పురోహీత్

బ్రాంచి సెక్రెటరీ

V. N. PUROHIT.

Branch Secretary

Residency, Hyderabad-Deccan

సంస్థాన వార్తలు

వైస్రాయిగారి దౌరా

తిరువాన్కూరు సంస్థాన ప్రశంస

వైస్రాయిగారికి తిరువాన్కూరు సంస్థాన ప్రభుత్వము డిసెంబరు ౧౦ వ తేది రాత్రి విందుచేసెను. అవిందులో వైస్రాయిగారు ఉపన్యసించుటలో నిట్లు ప్రశంసించిరి:—

రాజ్యాంగ సంస్కరణల విషయములో తిరువాన్కూరు ఎల్లప్పుడును అభివృద్ధికి ముందుది క్కేయున్నది. మీ ప్రజలకును మీ ప్రభుత్వము నకును పూర్వముకంటె ఎక్కువ సంబంధమును సాధించుటకు మీరుచేయు ప్రయత్నముల నన్నిటి నేను కుతూహలముతోను సానుభూతితోను గమనించుచుండగలను. మీరు మీ భారమైన విధులను చురుకుగాను, ధైర్యముగాను నెరవేర్చు చున్నందుకు మరియొకసారి మిమ్ములను అభినం దింప వలసియున్నది. మీరు పరిపాలన ప్రారం భించి రెండేండ్లు మాత్రమే జరిగియున్నను మీరు చేసినపనియు, చేయదలచుకున్న పనియు సాధార ణముగా బహుసంవత్సరములు పరిపాలన చేసిన వారికిగూడ ప్రశస్తిని ఒనగూర్చునట్టివి. తన ప్రజ లు క్రమాభివృద్ధి జెందుచుండు సంపత్తును అను భవించుచుండ ఈ [యావద్భారత] దేశముయొ క్క పరిపాలనను నడిపింపగల సంస్థాన, రాష్ట్ర సమాహారము [ఫెడరేషన్]లోచేరి తిరువాన్కూ రు సంస్థానము తన గొప్పతనమునకు తగినపనిని ఎప్పుడు చేయగలరో ఆకాలము ఎప్పుడువచ్చునా యని నేను ఆశతో కనిపెట్టుకొని యున్నాను.”

తిరువాన్కూరులో ఉద్యోగములను తగినవారికి యిచ్చుటకు సంస్థానమందలి అన్నితరగతుల ప్రజలకు సంస్థానో ద్యోగములను అనుభవించుటకు సమానావకాశముల నిచ్చు చుండుటకై పబ్లిక సర్వీస్ కమిటీ నొకదానిని ఏర్పాటుచేసి నందుకై వైస్రాయిగారు తిరువాన్కూరు మహారాజాగారు నభిన నందించిరి. సంస్థానములోని భిన్నిజాతుల ప్రజలును, ఆవశ్య కములగు విరోధములను మరిచిపోయి సంస్థాన మంతటను అందరికిని సమానావకాశములను కల్పించునిశ్చయమును మహా రాజాగారికి తోడ్పడవలసిన అవసరము ముఖ్యమనిరి. వైస్రా గారు వక్కాణించిరి.

మహారాజాగారి స్వాగతము

మహారాజాగారు స్వాగతమిచ్చుచు వైస్రాయిగారు తమతో చెప్పబడియుండిన ప్రకారము సతీసమేతులై త్వరలో తమ సంస్థానమునకు వచ్చినందుకు సంతోషించిరి. వైస్రాయి దంపతులతో తనయొక్కయు తన యింటివారియొక్కయు పరిచయమును ప్రోత్సాహించుటకు తమ యదృష్టకరమాయని తలంచిరి.

తమ రెండేండ్ల పరిపాలనలో సంస్థానము గాంచిన యభివృద్ధిని వర్ణించుచు తమ ప్రజలు అన్నితరగతులవారును తమ దేశసేవ చేయగల్గునట్లు వారివారి సామర్థ్యమునుబట్టి సంస్థా నోద్యోగముల నిచ్చుటకుగాను పబ్లికుసర్వీసు కమిటీ ఏర్పాటుచేయ బడినదనిరి. న్యాయవిచారణలలో ఆలస్యము తప్పించుటకై పంచాయతి కోర్టులను ఎక్కువచేయుటయు, పట్టణమును సరిగా సద్దుబాటుచేయు ఆవశ్యకములు నిమ్నజాతులకు సహాయము, ఈ సమస్యలున్న ప్రజల విద్యారోగ్యములకు సంబంధించిన ఆవశ్యకములగు యితరసమస్యలున్న ప్రభుత్వము వారి విచారణలో నున్నవనిరి.

కొచ్చిను విందు

డిసెంబరు ౯ వ తేది రాత్రి జరిగిన కొచ్చినువిందులో వైస్రాయిగారు ఉపన్యసించుచు కొచ్చినులో, మహారాజాగారి ని మరియొకసారి చూచుటకు అవకాశము లభించినందుకు సం తోషమును చెప్పిరి కొచ్చిను హార్బరు తనపేరు పెట్టినందుకు సంతసించిరి. త్వరలో కొచ్చిను తిరువాన్కూరు దర్బారుల ప్రతినిధులును, ఇండియా మద్రాసు ప్రభుత్వముల ప్రతినిధు లును సమావేశమై కొచ్చిను హార్బరును వృద్ధిచేయు విషయ మును [కొచ్చిను] దర్బారువారికిని ఇండియా గవర్నమెంటుకిని ఎ క్కువ అనుకూలమగునట్లు కొచ్చిను ఇండియాలోని గొప్ప ఓడరేవులలో నొకటిగ జేయగల్గు విధమున” పరిష్కరింపవచ్చు నను ఆశను వైస్రాయిగారు చెప్పిరి.

అవసరములగు రక్షణలతో గూడిన అఖిలభారత స మాహారము [ఫెడరేషను] వలన బ్రిటిషు ఇండియాకే గాక సంస్థానములకుగూడ లాభముగలదని వైస్రాయిగారు చెప్పిరి కొచ్చిను సంస్థానమందలి వైద్యశాలలకు ౩ లక్షలను పలెల క్షేమకరమైన కార్యముల జరిపించుటకు ఒకలక్షయు లేడీ విలింగ్డను ఆగమనమును గౌరవించుటకుగాను మహారాజాగా రు విరాళమిచ్చినారనుదానికంటె తన సతికి ఎక్కువసం తోషకరమైనదిలేదు అని వైస్రాయిగారు చెప్పిరి.

తిరువాన్కూరు సంస్థానము

ఎన్నికల గడబిడ

తిరువాన్కూరు శాసనసభల ఎన్నికలను వెలిపెట్టిన కొందరు మహారాజాగారికొక విన్నప మును పంపుకొన్నారు- క్రైస్తవ,మహమ్మదీయ సంఘములకు తగిన ప్రాతినిధ్యము సమకూరనం దున ఆసంఘములవారు క్రిందటి ఎన్నికలను బ హిష్కరించినట్లును, శాసనసభలో వివిధసంఘ ములవారికి తగు ప్రాతినిధ్యము సంపాదించుటకై వీరు మహారాజాగారి దాక్షిణ్యముపై ఆధారపడి యుందురేకాని ప్రభుత్వముతో సహాయ నిరాకర ణముచేయుట ఎప్పటికిని వీరి యుద్దేశ్యముగాదని యు ఆవిన్నపములో కలదు. వీనికి మహారాజు గారు సంతసించు వివిధసంఘములు అనుకూలము గా నుండుటకే తమప్రభుత్వము ప్రయత్నించుచు న్నదని అభయమిచ్చిరి.

కాశ్మీర యువరాజ పట్టాభిషేకము

కాశ్మీర సంస్థాన యువరాజ పట్టాభిషేక మహోత్సవము డిశెంబరు 2 వ తేది శాస్త్రోయు క్తముగా జరిగెను. ప్రస్తుతము సంస్థానమున ప్లేగు ప్రబలముగా నున్నందున ఉత్సవము క్లుప్తముగా జరిగెను. ఆరోజు సంస్థానమంతటను సెలవుదినము గా గణింపబడెను. ముందుగుండు సామగ్రికాల్చు టవహింప నిషేధింపబడెను; ఖైదీలు విడుదల చే యబడిరి. బీదలకు ధర్మముచేయబడెను. మంత్రు లు సామంతులు రాజభవనమునకువచ్చి యువ రాజు నభినందించిరి.

1918 సం॥రంలో స్థాపితము
వి. యస్. శాస్త్రి అండ్ సన్సు
సైంటిఫిక్ ఆప్టిషియన్సు
సాండర్సురోడ్డు సికింద్రాబాదు-దక్కన్
16 సంవత్సరములనుంచి నేత్రపరీక్షచేయు టలోను, లెక్కప్రకారం అద్దములు తయారొన ర్చి సరి అయిన ఫ్రేములతో బిగించి న్యాయమయి న ధరలకు గ్యారంటీగా సప్లయిచేయుటలోను అ నేక యోగ్యతాపత్రములు పొందినది మావలన నేత్రములు పరీక్షచేయించుకొని తగిన అద్దములు పొంది సుఖింపుడు.
V. S SASTRY & SONS
Sceintific Opticians
Saunder's Road
Secunderabad—Dn.

ప్రసిద్ధిజెందిన డాక్టర్. వామన్ గోపాల్ వారివలన తయారుచేయబడిన
సరసపరిలా
మంచినెత్తురే దేహసౌఖ్యము. నీయొక్క నెత్తురు చెడిన నెత్తురైతే ప్రసిద్ధిజెందిన డాక్టర్. వామన్ గోపాల్ వారి సరసపరిలావాడినచో చెడ్డనెత్తురును శుద్ధపరచుటయే గాక నెత్తురు పుష్టినికలుగజేయును. సిఫిలిస్ అనువ్యాధివల్లవచ్చు కీళ్లవాయువు కీళ్లవాపు చర్మసవ, జ్ఞాపకములేకపోవుట, మొదలగువాటికన్నిటికిని మంత్రమువలె పనిచేయును. ఇది చర్మముపైనుండు అన్నివిధములైన పలుపుపొడలను తొలగించును. మరి యు చెడ్డనెత్తురువల్ల కలుగు బలహీనత, మయికము,ఎప్పుడును నిద్రగాయుండుట, కన్ను చెయి కాలునుంట చేతులు కాళ్లు వాపు మొదలగువాటిని గుణము జేయుచున్నది. మరియుఉష్ణభూమిలో కలుగు కీళ్లపట్టు, ఉష్ణశ్వాసకోసము మొదల గు స్వస్థము జేయును. తపాలఖర్చు ప్రత్యేకము. వెల సీసా ౧కి ౧-౮-౦
బలహీనత, మరియు క్షయరోగముకొరకు బలమును వృద్ధిచేయుటకు, ఇంద్రియము గట్టిపర చుటకును డాక్టర్ గౌతంరావు కేశవరావుగారి యొక్క
ఫాస్ఫరస్ పిల్సు
నుపయోగించుడు. దీనివల్లఅన్నివిధముల దీర్ఘజ్వరములు, ధాతునష్టము, పాండురోగము, తల నొప్పి, స్వప్నములోనగు ధాతునష్టమునంబంధమగు వివిధరోగములు నివారణ యగును. దీని నుపయోగించుటచే మెదడునకు బలము, తెలివి, మరియు జ్ఞాపకశక్తిని వృద్ధియగును.
వెల 24 గోలీలుగల సీసా ౧కి రు 1—0—0
సోల్ యేజంటు:—ఎం. ఎ. దత్తాత్రేయకంపెని, రెసిడెన్సిరోడ్డు, హైద్రాబాదు (దక్కన్)

వింతలు విశేషములు

కయ్యాలకు అప్పటికి ఇరువతి గెలవలు

[illegible] ఇరువతి గెలలతో చేసినవని [illegible] మన్నారు.

సాధారణముగా ఇంగ్లీషువాని ఎత్తు

సాధారణముగా ఇంగ్లీషువాని సరాసరి ఎత్తు ౫ అడుగుల [illegible] అంగుళాలు. ఫ్రెంచివాని ఎత్తు ౫ అడుగుల [illegible] అంగుళాలు.

మోటు మితిన్నగా నడిచిన [illegible]

[illegible]

పెండ్లి [illegible]

[illegible]

ఒక స్త్రీ మరియొక స్త్రీని మోసపుచ్చుట.

[illegible]

హిమాలయము [illegible]

[illegible]

శిశువును [illegible]

[illegible]

[illegible]

[illegible]

నెత్తురు [illegible]!

[illegible] ప్రవహించుచున్నది. [illegible]

మొగలాయి కథలు.

రుమాలను బట్టె తినిపోయెను!

మొగలాయి పాదుషాల కాలంలో [illegible]

[illegible]

[illegible] అన్నాడు. [illegible]

నవ్వండి బాగా నవ్వండి.

[illegible]

[illegible]

* * *

[illegible]

[illegible]

[illegible]

[illegible]

ముఖమల్ [illegible]

మొదటిసారి నూతనవిధముగా యిప్పుడు తయారుచేసినవి. మనోహరమైనవి. [illegible] పద్ధతికి అనుకూలమైనవి. [illegible] వీటిని [illegible] యింతవరకు లేవు. [illegible] ఉపయోగించిన చిక్కులు [illegible]. కాన త్వరపడుడు లాభమును పొంది అనుభవింపుడు.

ఆర్. ఆర్. గోపాల్, [illegible]

[illegible] హైదరాబాదు దక్కను.

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు.

మూలధనము	రూ ౩,౩౬,౦౦,౦౦౦
వసూలయిన	౧,౬౮,౦౦,౦౦౦
రిజర్వు.	౭౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థము మేము వారికి రూ ౧-౦-౦ రూ ౨-౦-౦ అంతకన్న ముత్తు ప్రీమియములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు విలువగల పాలిసీలను క్రమముగా యివ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా కష్టమర్లయొక్క అనుకూలమునకై క్రొత్త సేవింగ్సు బ్యాంకు పద్ధతి ప్రవేశపెట్టినాము. అందుండి డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా కు వ్రాయుడు.

రెసిడెన్సీరోడ్డు, హైదరాబాదు (దక్కన్). జేమ్సుస్ట్రీటు, సికిందరాబాదు (దక్కన్).

సింఘ్వీ — (Singhvee) — ఫోను నెం. ౫౮

G. Raghunathmull Banker

జి. రఘునాథమల్, బ్యాంకర్

హైదరాబాదు — దక్కన్

మిసర్సు థామస్ కుక్ అండ్ సన్స్ బ్యాంకర్సు, లిమిటెడ్,

వారికి

హైదరాబాదులో ఉత్తర ప్రతినిధులు అనుభవులు.

అన్నివిధములైన కర్తవ్యావ్యాపారములు చేయుదురు, వ్యాపారము చేయుడు.

స్వతంత్రము పొందుటకు

ఉద్యోగపు దాస్యమునుండియు, నిరుద్యోగపు విచారమునుండియు స్వతంత్రత పొందుటకు

స్టార్ ఏజన్సీ తీసికొనుడు.

1. జీవము గల సంపాదన మార్గము	4. స్వాతంత్ర్యోద్యోగము
2. సగౌరవ జీవనము	5. ఆదాయ ఉపయోగపడు పద్ధతులు
3. ప్రారంభించుటకు ధనము అక్కరలేదు	6. మీ జయమునకు కావలసిన వసతులు

మా విజయ ముఖ్యము

వివరముగా:— మా వట్టాలు సత్వరా చెల్లింపు.
లాభకరమైన లాభములు ప్రతి సంవత్సరము గలవు
స్వల్పసొమ్ము పెంచుకొనగోరి చెల్లించిన, ఆకస్మిక ప్రమాదములవలని లాభములుగలవు.
మా నిశ్చలత్వము నిరూపించినాము.
పాలసీలు వారి వారి పేరులో నివ్వబడును.

వివరములకు:

ది స్టార్ ఆఫ్ ఇండియా ఏ. ఈ. జీ. అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

(సురరాను)

బ్రాంచి: హనుమకొండ.

ఆతంకనిగ్రహ మాత్రలు

ఇప్పటి బలవర్ధకౌషధములలోకెల్ల శ్రేష్ఠము.

ఈమాత్రలు

ఆకలిని గలుగజేయును.
నరములకు శక్తి నిచ్చును.
జీర్ణశక్తిని వృద్ధిపరచును.
రక్తమును శుద్ధిచేసి వృద్ధిచేయును.
బలమును వృద్ధిచేయును.
ప్రాణమునకు మనస్సుకు తేజము నిచ్చును.
ఇంకను అనేక లాభములు గలవి

౩౨ మాత్రలుగల డబ్బా ఒకి వెల ౧-౦-౦

ఇతర వివరములకు మేము ఉచితముగా తపాలా ఖర్చులు మీరు భరించకుండ పంపగలిగిన్ని పుస్తకము

కామశాస్త్రము

చదువుడు

ఆతంకనిగ్రహ ఫార్మసి,

26 బ్రాడ్వే మద్రాసు.

విత్తనములు

వర్ష, చలికాలముల కొఱకు నమ్మకమైన విత్తనములు అమ్మబడును. తొందరగా ఆర్డరులు పంపుడు. తోటలువేయు విషయమున సలహా ఉచితముగా యివ్వబడును.

ఎం. ఆర్. సిద్ధరామయ్య
తోటవ్యవసాయ నిపుణుడు
(మాజీ హార్టికల్చరల్ సర్వే ఆఫీసర్ సర్కారాలీ)
ది పాయినీర్ హార్టికల్చరల్ యిన్స్టిట్యూట్
౧౫, రెసిడెన్సీరోడ్డు, హైదరాబాద్.

స్వదేశీ స్టేషనరీ కావలయునా?

అన్నిరకముల స్వదేశీ కాగితములను స్టార్ ఆఫ్ ఇండియా పెన్సిళ్లను, ప్రింటింగు ఇంకులు మావద్ద యెల్లప్పుడు స్టాకులో నుండును. వ్యాపారస్తులకు మాత్రమే తక్కువ ధరలకు యిచ్చెదము. పాఠశాలలనుండి జిల్లాలనుండి వచ్చు ఆర్డరులను జాగ్రత్తగా విచారించెదము. ధరల పట్టిక, గ్రంథములు ఇంగ్లీషులో పంపబడును.

ది హైదరాబాదు స్టేషనరీ అండ్ కో
(మహారాష్ట్ర పెన్సిళ్ల ఏజంట్లు)
కోఠి, హైదరాబాదు

హాలీ కల్గాయి మారకముజంత్రి

హాలీలకు కల్గాయిలు కల్గాయిలకు హాలీలు మారకము ౧ అణానుండి ౨౦ రూపాయల వరకు లెక్కలువేసి ప్రకటించబడినది. వ్యాపారస్తులకు చాల అవసరమైనది.

వెల ౨ అణాలు
గోలకొండ పత్రికాలయ

విజయలక్ష్మీ జనరల్

అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడు

హెడ్డాఫీసు:— మదరాసు.

నిజాంరాష్ట్రమునకు చీఫ్ ఏజంట్లు:—

వి. యస్. శాస్త్రి అండ్ సన్సు

సౌందర్యనిధి సికింద్రాబాదు.

విూ ధనము

భద్రముగా నంచవలచినచో, మంచిలాభములు (బోనస్) పొందవలచినచో, అన్నివిధముల యితరకంపెనీలకన్న ఉత్తమమైన పద్ధతులతో దాతలు, న్యాయశీలురు, వయగల మహనీయుల నిరంతర శ్రద్ధాభక్తులచే సక్రమ మార్గమున పరిపాలింపబడుచూ దినదినాభివృద్ధిని పొందుచూయున్న మా విజయలక్ష్మీ భీమాకంపెనీలోచేరి కొంచెపాటి ధనమున అప్పుడప్పుడుచెల్లి వాకేనాటికొప్ప [illegible] పొందు [illegible]. మా ఏజంట్లను లేక మమ్ములను విచారించినచో మీ [illegible] సందేహములున్న తీర్చి మిమ్ములను తప్పక సంతృప్తులను చేయగలము. ఆలసింపకుడు. [illegible] లాభమును పొందుడు.

ఉద్యోగములు

దొరకలేదని నిరాశ పొందకుడు.

మంచి [illegible] ఏజన్సీపనితలు రోజుకు ౩ గంటలు పనిచేసినచో

నెల ౧కి రు ౧౦౦—౦—౦ కనీసము లభించును.

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటన వేయించి మీ వ్యవహారమునందు లాభము పొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను [illegible] చేయుచున్నది. ప్రకటన రేట్ల వివరములకు:— మేనేజరు గోలకొండపత్రిక హైదరాబాదు, అని వ్రాయుడు.

అదృష్టమును పరీక్షింపుడు

వెల స్వల్పము ఫలమధికము

శ్రీకృష్ణాసోపు ఫ్యాక్టరి నిజాం సబ్బు

బహుమతి చీటీలు

[illegible] మా నిజాంసబ్బు [illegible] క్రిందవ్రాసిన వివరము ప్రకారము బహుమతి చీటీలు [illegible] మా నిజాంసబ్బు [illegible] శ్రీ నిజాంరాష్ట్ర [illegible] హైదరాబాదు సికింద్రాబాదు [illegible] హైదరాబాదు సికింద్రాబాదు [illegible].

బహుమతుల చీటీల వివరము

౧ రింగుకు బహుమతిచీటి	రు||	౧౦	లు
౨	,,	,,	౫ లు
౩	,,	,,	౩ లు
౪	,,	,,	౨ లు

[illegible] N. S. [illegible]

ప్రొప్రయిటర్సు:—

[illegible] అండ్ [illegible]

౧౫౦౦, [illegible], సికింద్రాబాదు [illegible].

డోంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన

బలహీనతను

పోగొట్టును.

బిడ్డలకు బలమునిచ్చి

సౌఖ్యము కలిగించును.

ఒకబుడ్డి వెల ౧ రూపాయి.

పోస్టుఖర్చులు [illegible] అణాలు.

ఎల్లషాపులందును దొరకును.

K. T DONGRE & Co,
GIRGAUM, BOMBAY.

దివినస్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, ఢిల్లి.

బ్రాంచి ఆఫీసు—సికింద్రాబాదు

(స్థాపితము 1920)

[illegible] సంవత్సరములలోనే [illegible] అత్యధికముగా [illegible].

[illegible], లాభకరమైన, [illegible] గలవు.

మా పాలసీలలో [illegible].

హైదరాబాదు రాష్ట్రమంతటను [illegible], పనిచేయుటకు

[illegible] కావలెను.

[illegible] క్రింది [illegible]:—

చావలి శేషయ్యపంతులు

(బ్రాంచి మేనేజరు

(బ్రాంచి ఆఫీసు, [illegible], సికింద్రాబాదు.

REG. No. N. 45 | Reg. No. M. 218

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.